సంక్షేమం.. ఆర్థిక సుభిక్షం

దేశానికే ఆదర్శంగా నిలిచిన సంక్షేమ పథకాలతో అట్టడుగు పేద వర్గాలు ఆర్థికంగా సుభిక్షంగా మారారు. 4,710 మంది జనాభా, 3,520 మంది ఓటర్లు ఉన్న ఒక్క సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్షంగా స్థిరాస్తి, పోషణ, విద్య, రుణ పథకాల ద్వారా 7,882 మందికి రూ.27.50 కోట్లకుపైగా ప్రయోజనం చేకూరింది. జనాభాను మించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాయంటే ప్రతి ఇంట్లో సగటున ఇద్దరికి లబ్ధి చేకూరిందని అర్థమవుతోంది.

- ప్రభుత్వ పథకాలతో మెరుగైన జీవితాలు
- గాడిన పడుతున్న పేదల బతుకు బండి
- డీబీటీ ద్వారా 5,028 మందికి నగదు జమ
- నాన్ డీబీటీ ద్వారా 2,854 మందికి ప్రయోజనాలు
- ఒక్క సచివాలయ పరిధి ప్రజలకు రూ.27,50,53,991 లబ్ధి


వార్డు సచివాలయం, ఆత్మకూరు

ఆత్మకూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద, దిగువ మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయి. కూలీనాలీపై ఆధారపడి.. పూట గడిచే పేదల బతుకు బండి గాడిన పడిందని, బ్యాంక్‌ల్లో వారి ఖాతాల్లో నిల్వలు పెరిగాయని ఇటీవల జాతీయ బ్యాంకు అయిన ఎస్‌బీఐతో పాటు కేంద్ర ఆర్థిక సంస్థలు సైతం వెల్లడించాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గతంలో సంక్షేమ పథకాలకు నమోదు చేసుకోవాలంటే రోజుల తరబడి నాయకుల చుట్టూ తిరిగే పరిస్థితులను అధిగమించి నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తున్న పరిస్థితి మారడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అర్హతే ప్రమాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమాలు అందుతున్నాయి.

రూ.27.50 కోట్లకుపైగా సంక్షేమ నిధులు

ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని సచివాలయం (అరుంధతీయ) పరిధిలో 12, 13, 14 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల పరిధిలో అధిక శాతం (93 శాతం) దళితులే ఉన్నారు. ఈ సచివాలయం పరిధిలో కేవలం 58 నెలల్లో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రూ.27,50,53,991 మేరకు లబ్ధి చేకూరింది. అనేక సంక్షేమ పథకాల ద్వారా ఈ నాలుగున్నరేళ్లలో అందిన నగదుతో పలువురు ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోగా, మరి కొందరు వృద్ధులు తమ జీవితాలను సంతోషంగా గడుపుతున్నారు.

పరోక్ష ప్రయోజనాలు		(నాన్‌డీబీటీ)
ఇంటి స్థలాలు	269	6,61,74,000
జగనన్న విద్యాకానుక	144	10,22,688
విద్యార్థులకు ట్యాబ్‌లు	31	4,09,882
జగనన్న తోడు (రుణాలు)	305	56,78,795
జగనన్న గోరుముద్ద	152	15,05,864
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	653	1,22,30,690
ఇంటింటికి రేషన్	1100	2,40,28,400

వివిధ పథకాల ద్వారా పొందిన లబ్ధి

పథకం	లబ్ధిదారులు	నగదు (రూ.ల్లో)
జగనన్న అమ్మఒడి	386	1,57,94,572
విద్యాదీవెన	419	1,42,05,034
వసతి దీవెన	337	59,85,093
వైఎస్సార్ రైతు భరోసా	190	85,01,000
ఉచిత పంటల బీమా	1	10,037
సున్నా వడ్డీ పంట రుణాలు	29	80,587
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	27	2,09,400
వైఎస్సార్ పెన్షన్ కానుక	563	5,53,04,750
వైఎస్సార్ చేయూత	291	1,32,37,500
వైఎస్సార్ ఆసరా	551	1,55,09,062
వైఎస్సార్ సున్నావడ్డీ (పొదుపు)	913	35,97,556
వైఎస్సార్ కాపు నేస్తం	16	6,90,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	28	7,50,000
కల్యాణ మస్తు/షాదీతోఫా	3	2,00,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	202	82,68,200
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	152	9,10,900
హౌసింగ్ (నేరుగా చెల్లింపులు)	206	1,61,29,368
వైఎస్సార్ బీమా	4	3,60,000
వైఎస్సార్ వాహన మిత్ర	25	6,40,000
జగనన్న చేదోడు	117	25,50,000
ప్రత్యేక కోవిడ్ సాయం	1024	10,24,000
జగనన్న తోడు (వడ్డీ)	144	46,613

అగచాట్లు తప్పాయి



గత ప్రభుత్వ కాలంలో పింఛన్ తెచ్చుకునేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు పంచాయతీ కార్యాలయం దగ్గర పడిగాపులు పడేవాళ్లం. ఒకే రోజు ఇవ్వకుంటే రెండు, మూడు రోజులు తిరగాల్సిన పరిస్థితి. ఈ ప్రభుత్వంలో నాకు ఏటా చేయూత రూ.18,750 వస్తోంది. నా మనవరాలికి అమ్మఒడి వస్తోంది. స్కూల్లో ఇంగ్లిష్ మీడియం చెబుతున్నారు. గతంలో పడిన అగచాట్లు తప్పాయి.

– కోలా వెంకట రమణమ్మ, ఆత్మకూరు

చేయూత ఆదుకుంది



నాకు ప్రతి నెలా పింఛన్ ఇంటికే అందుతుంది. ఒంటరి మహిళనైనా మనవరాలు, మనవళ్ల ఆలనా, పాలనా చూసుకునేందుకు చేయూత పథకంతో ఇంటి దగ్గర చిరు వ్యాపారం చేసుకుంటున్నా. ఆ పథకమే ఆదుకుంది. కోడలికి అంగన్‌వాడీ తరుపున పౌష్టికాహారం అందుతోంది.

– తక్కెళ్లపాటి హజరత్తమ్మ, ఆత్మకూరు

అర్హులకు న్యాయం జరుగుతోంది



కౌన్సిలర్‌గా పోటీ చేసినప్పుడు ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలకు పలు హామీలు ఇచ్చాను. దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి హయాంలో ఎన్నికైన నేను వార్డు పరిధిలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా న్యాయం చేయగలిగే అవకాశం లభించింది. వార్డు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ లక్ష్యం సాధించేలా కృషి చేస్తున్నాను.

– టి తిరుపతమ్మ, న్యాయవాది, 13వ వార్డు కౌన్సిలర్, ఆత్మకూరు

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే మేకపాటి విజయీభవయాత్ర

అనుమసముద్రంపేట: మండలంలో చౌటభీమవరం, గుడిపాడు, రంగన్నపాడు, అబ్బాసాహెబ్‌పేట, కొత్తపల్లి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవ యాత్రను నిర్వహిస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

కొండాపురం: ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని అధికారులు ఎన్నికల నియమావళి పాటించాలని తహసీల్దార్ ఆర్.మస్తానయ్య అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఉంటే వెంటనే తొలగించాలన్నారు. నాయకుల బొమ్మలకు ముసుగులు వేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు నిర్వహించకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.సుజాత, రెవిన్యూ సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫాల్గుణ పూర్ణిమ విశిష్టతపై ప్రచారం


నారంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారకులు

ఆత్మకూరురూరల్: ఈ నెల 25న ఫాల్గుణ పూర్ణిమ సందర్భంగా నిర్వహించే హోలీ పండగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రబోధ సేవా సమితి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని అబ్బీపురం, రావులకొల్లు, చెర్లోయడవల్లి, నాగులపాడు, నారంపేట, వాశిలి గ్రామాల్లో సమితి అధ్యక్షుడు పెంచల నరసయ్య మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి పరిపూర్ణ జ్ఞానానికి గుర్తుగా ఉంటుందన్నారు. ఫాల్గుణ పూర్ణిమి ఏడాదిలో ఒకసారి పూర్ణిమ గడియ విశిష్టతను తెలియజేస్తూ లోకానికి జ్ఞానం అందజేసేలా పెద్దలు హోలి వేడుకలు నిర్వహించడం సంప్రదాయంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానవేదిక ప్రబోధ సేవా సమితి సభ్యులు కొండయ్య, కృష్ణయ్య, భాగ్యమ్మ, గాయత్రి, సరోజనమ్మ, రేణుక, సుధాకర్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ


సుల్తాన్‌బాషా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి

కలిగిరి: మండలంలోని కృష్ణారెడ్డిపాళెంకు చెందిన షేక్ సుల్తాన్‌బాషా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్న వయస్సులోనే సుల్తాన్‌బాషా మృతి చెందడం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నేత తోకల మాల్యాద్రి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, సర్పంచ్ నలతాటి మహాలక్ష్మమ్మ, స్థానిక నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, మనోహర్ రెడ్డి, తిరుపాలురెడ్డి, యదగిరి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆత్మకూరు: పట్టణంలో ఇటీవల కాలంలో నలుగురు మృతి చెందడంతో ఆ బాధిత కుటుంబాలకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంచి పరమేశ్వరరెడ్డి సోమవారం ఆర్థిక సాయం చేశారు. 5వ వార్డు జీఆర్‌పేటలో పసుపులేటి గురవయ్య, 18వ వార్డు గిరిజనకాలనీలో చేడుమాల లక్ష్మమ్మ, పొంతగిరి పరంధామయ్య, 10వ వార్డులో చలమల శంకర్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయా కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రాంపల్లి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి చిరునామా జగన్ పాలన

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి
- విజయ సంకల్పయాత్రకు అడుగడుగునా నీరాజనాలు


రాజగోపాల్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

వరికుంటపాడు: రాష్ట్రంలో జగనన్న పాలన ప్రజా సంక్షేమానికి చిరునామాగా ప్రజారంజకంగా నిలిచిందని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం వరికుంటపాడు పంచాయతీలోని ఆండ్రావారిపల్లి, వరికుంటపాడు, కనియంపాడు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, కార్యకర్తలు, నాయకులు ఆయనకు అడుగడుగున స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే అన్ని సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగుతాయని, ప్రజలకు మరింత మేలు జరగాలంటే మరోసారి సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు అండగా ఉండి ఆర్థిక భరోసా ఇచ్చిన విషయాన్ని ప్రజలు మరువరాదన్నారు. పేదల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధిగా భావించి ప్రజాసంక్షేమ పాలన సాగిస్తూ పేదల పక్షపాతిగా పేరు తెచ్చుకొని ప్రజామన్ననలు చూరగొన్నారన్నారు. జగనన్న చేసిన మేలును మరువకుండా ఓటు ద్వారా ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలన్నారు. జగనన్న పాలనలోనే మహిళలకు, రైతన్నకు సముచిత స్థానం కల్పించారన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు సంపూర్ణంగా అమలు చేసిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజలను మోసగించి అధికారం చేజిక్కించుకునేందుకు చంద్రబాబునాయుడు బూటకపు హామీలతో వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. టీడీపీ నాయకులకు ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకురావడం అలవాటైపోయిందని, అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. విజయసాయిరెడ్డి నెల్లూరు జిల్లాకు రావడం జిల్లావాసుల అదృష్టమన్నారు. ఆయన సహకారంతో ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

మీ లెక్కలు తేల్చేందుకు మేము సిద్ధం

సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన మేకపాటి కుటుంబం ఎవరికీ భయపడదని, టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్.. మా లెక్కలు తేల్చడం కాదు, మేము మా కార్యకర్తలు మీ లెక్కలు తేల్చేందుకు సిద్ధంగా ఉన్నామని, వేదిక నువ్వు చెప్పినా, మమ్మల్ని చెప్పమన్నా మేము రెడీ అంటూ ఆయన సవాల్ విసిరారు. నారా లోకేశ్‌తో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకొని పడరాని పాట్లు పడి టికెట్ తెచ్చుకున్న మీరు పద్ధతిగా మాట్లాడకుంటే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎల్లలు తెలియనోళ్లు ప్రజలను ఉద్ధరిస్తామంటూ ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనరు బొడ్డు వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పి.మల్లికార్జునయాదవ్, వైస్ ఎంపీపీ సీహెచ్ మధు, మాజీ ఏఎంసీ చైర్మన్ అలీఅహ్మద్, నేలటూరి నాగరాజు, చెంచల ఏసు, నాయకులు ఎం.తిరుపతినాయుడు, మాగంటి శ్రీనివాసులు, షేక్ జిలానీబాషా, జె.శ్రీనివాసులురెడ్డి, బాదం వెంకటనారాయణరెడ్డి, గుర్రం భాస్కర్‌రెడ్డి, కె.ప్రతాప్‌రెడ్డి, ఎం.వీరారెడ్డి, ఆర్.కోటయ్య, ఆర్.బంగారుబాబు, వై.కేశవులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మాండం.. బ్రహ్మోత్సవం


విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా బిలకూట క్షేత్రం

- సేవలకు అంకురార్పణ నేడు
- శోభయమానంగా బిలకూట క్షేత్రం
- ఏర్పాట్లలో నిమగ్నమైన యంత్రాంగం

బిట్రగుంట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అంకురార్పణతో శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. క్షేత్రవాసి ప్రసన్న వేంకటేశ్వరస్వామికి వైఖానస ఆగమోక్తంగా ప్రతి ఏటా పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆరు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించే ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలలతో పాటు ప్రకాశం, కడప, తదితర జిల్లాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టమైనా ఆదేశాలు జారీ చేసి ఉండడంతో అధికార యంత్రాం ఆ మేరకు ఏర్పాట్లలో నిమగ్నమైంది. వారం రోజుల క్రితం కావలిలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లపై సమీక్షించి, సూచనలు చేశారు. దీంతో అధికారులు చలువ పందిళ్లు, క్యూలైన్లు, పారిశుధ్య చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఉత్సవ ఏర్పాట్లలో నిధుల సమస్య తలెత్తకుండా పది రోజుల కిందటే ఎమ్మెల్యే తన వంతుగా రూ.10 లక్షల విరాళం కూడా ప్రకటించారు. ఈ దఫా కీలక ఉత్సవాలన్నీ సెలవు దినాల్లో రావడంతో భక్తుల తాకిడి భారీగా పెరిగే అవకాశం ఉంది. వేసవి తీవ్రత దృష్ట్యా ఎండ వేడిమి, ఉక్కపోత నుంచి భక్తులకు ఉపశమనం కలిగించే ఏర్పాట్లు కూడా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించడంతో అధికారులు భారీ ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటుపై కూడా దృష్టి సారించారు. స్వామి వారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడూ ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించడంతో అధికారులు ప్రత్యేక దర్శనాలు కూడా నిలిపి వేసి సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యమిచ్చేలా క్యూలైన్లలోనూ ఏర్పాట్లు చేస్తున్నారు.

బ్రహ్మోత్సవ ఘట్టాలివే..

స్వామివారి బ్రహ్మోత్సవాలకు గిరిప్రదక్షణతో మంగళవారం అంకురార్పణ చేయనున్నారు. బుధవారం ముక్కోటి దేవతలకు ఆహ్వానంగా ధ్వజారోహణ, కొడిముద్దల ప్రసాదం, శేషవాహన సేవ నిర్వహిస్తారు. గురువారం రాత్రి హనుమంతు సేవ, శుక్రవారం ఉదయం మోహినీ ఉత్సవం, రాత్రికి గరుడసేవ, శనివారం మొక్కు బడులు, తెప్పోత్సవం, గజవాహన సేవ, ఆదివారం కల్యాణం, పూలరథోత్సవం, అశ్వవాహనసేవ, సోమవారం ఉదయం చక్ర స్నానం, రాత్రికి ఏకాంత సేవతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయి. ఉత్సవాలు జరిగినన్ని రోజులూ ఉదయం సాయంత్రం వేళలో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఉదయం 7 గంటలకు గిరిప్రదక్షణ

బ్రహ్మోత్సవాలకు ప్రారంభ ఘట్టంగా మంగళవారం ఉదయం 7 గంటలకు గిరిప్రదక్షణ నిర్వహించనున్నారు. అరుణాచలంలో ప్రసిద్ధ చెందిన గిరిప్రదక్షణం తరహాలోనే కొండబిట్రగుంటలో కూడా బ్రహ్మోత్సవాల సందర్భంగా గడిచిన ఆరేళ్లుగా గిరిప్రదక్షణ నిర్వహిస్తున్నారు. స్వామివారి చిత్రపటంతో భక్తులు గోవింద నామస్మరణలు, కోలాటాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సవ్య దిశలో చేపట్టే గిరిపరిక్రమణకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

ప్రత్యేక పూలలంకరణ ఉభయకర్తలుగా ఎమ్మెల్యే దంపతులు

బిలకూట క్షేత్రం బ్రహ్మోత్సవాల్లో ఈ దఫా పూల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఉత్సవాల్లో స్వామి, అమ్మవార్ల అంతరాలయాలు, భక్తులు వేచి ఉండే ప్రాంతాలు, సంతాన వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలు, ఆలయ ప్రాంగణాలు, ధ్వజస్తంభం వద్ద బెంగళూరు, తమిళనాడు, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా తెప్పిస్తున్న పుష్పాలతో అలంకరించనున్నారు. స్వామివారి దర్శనానికి ఉత్తర రాజగోపురం దాటి వచ్చే భక్తులకు ప్రశాంత పరిమళభరితమైన సుమగంధాలు స్వాగతం పలికేలా మేలు జాతి పుష్పాలతో అలంకరణ చేపట్టనున్నారు. ఈ ప్రత్యేక పూలాలంకరణకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

రెచ్చగొట్టేలా మాట్లాడితే తరిమికొడతాం

- డివిజన్ ఎన్‌బీకే ఫ్యాన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు హెచ్చరిక

కావలి: టీడీపీ కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారంతో ప్రజలను రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడడం మానకుంటే ఆ ప్రజలే తరిమి తరిమి కొడుతారని కావలి డివిజన్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్నపూర్ణ శ్రీను హెచ్చరించారు. కావలిలో విలేకరుల సమావేశంలో కావ్య కృష్ణారెడ్డి వైఖరిపై అన్నపూర్ణ శ్రీను తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలందించి, ఎంతో అభివృద్ధి చేసిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ఏకవచనంతో సంబోధించడం అమర్యాదకరం.. ఆక్షేపనీయమన్నారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డి బంధువులు, స్నేహితులు, ఆయన అభిమానులు అధికంగా ఉన్న పాతూరుకు వెళ్లి రెచ్చగొట్టేలా కావ్య మాట్లాడుతున్నా.. శాంతంగా.. మౌనంగా ఉన్నారంటే.. అది ప్రతాప్‌కుమార్‌రెడ్డి నేర్పించన సంస్కారమన్నారు. రెచ్చగొట్టేలా మాట్లాడి కావలిలో అశాంతియుత రాజకీయాలు చేయాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాభిమానం మెండుగా ఉన్న ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిజంగా ప్రతాపం చూపించాలనుకుంటే కావ్య కృష్ణారెడ్డి కావలిలో అడుగు కూడా పెట్టలేరని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 కాంగ్రెస్ పార్టీలో ఉన్న కావ్య కృష్ణారెడ్డి 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి ప్రజలంతా వైఎస్సార్‌సీపీకే ఓట్లు వేయాలని ప్రచారం చేసిన సంగతి మరిచిపోవద్దని హితవు పలికారు. కావలి రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన కృష్ణారెడ్డి విచక్షణ, విజ్ఞత లేకుండా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ద్రోణాదుల వెంకట్రావు మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సంస్కారానికి ప్రతినిధి అయితే టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అహంకారానికి నిదర్శనమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు నేరుగా ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనతో పాటు కలిసి భోజనం చేసే పరిస్థితి ఉంటే, కావ్య గేటు దాటలంటే అనుమతి తీసుకోవాల్సిన అహంకారం కృష్ణారెడ్డిదని దుయ్యబట్టారు. కావలిలో జరిగే ఎన్నికలు సంస్కారానికి, అహంకారానికి మధ్య జరగనున్నాయన్నారు. కావలి నియోజకవర్గంలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి ఇంత వరకు ఎవరూ చేయలేదన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, తీరప్రాంత గ్రామాల్లో రోడ్లు, పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఇంత అభివృద్ధి ఇప్పటి వరకు ఎవరూ చేయలేదని స్పష్టం చేశారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే నేరుగా జువ్వలదిన్నె వెళ్లి పరిశీలించుకోవచ్చన్నారు.

జగనన్న భరోసా-రాజన్న గ్యారెంటీ


కలిగిరి: బసిరెడ్డిపాళెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

కలిగిరి: మండలంలోని వీర్నకల్లు పంచాయతీలోని వీర్నకల్లు, బసిరెడ్డిపాళెం గ్రామాల్లో జగనన్న భరోసా-రాజన్న గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి కుటుంబానికి కుల, మతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించారన్నారు. జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనరు మూలి రాధాకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు బోరెడ్డి మోహన్‌రెడ్డి, బోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఖాజామైనుద్దీన్, వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో చోరీ యత్నం

- వాచ్‌మెన్ అప్రమత్తతతో దొంగల పరారీ



సంగం: సంగం బస్టాండ్ సెంటర్‌లోని ప్రభుత్వ మద్యం దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ యత్నం జరిగింది. దుండగులు మద్యం దుకాణం షట్టర్ పగలగొట్టి లోపలికి ప్రవేశించే సమయంలో వాచ్‌మెన్ అప్రమత్తమవడంతో దుండుగలు ఇన్నోవా కారులో పరారయ్యారు. చోరీ యత్నం సమయంలో షాపులో రూ.5.50 లక్షల నగదు ఉందని సిబ్బంది తెలిపారు. చోరీ జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న సీఐ రవినాయక్, ఎస్సై నాగార్జునరెడ్డి ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకోండి


అప్పారావుపాళెంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరురూరల్: సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలకు అనునిత్యం అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బలపరచాలని ఆత్మకూరు అభయాంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త ఏటూరు సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకుడు కొండా వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని అప్పారావుపాళెం, నల్లపరెడ్డిపల్లి, మురగళ్ల గ్రామాల్లోని దళిత వాడల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఘన విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నందా బ్రహ్మనాయుడు, తదితరులు పాల్గొన్నారు.